క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలో అదనపు ఫీడర్ ఏర్పాటు పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ఎం.కోటేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మాపురం, నిధానపల్లి, ఇంద్రపాలనగరం, ఇండస్ట్రియల్(మైనింగ్) ఫీడర్‌లకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమవాస్యను పురస్కరించుకుని వాసవిమాతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మంచికంటి భాస్కర్‌గుప్త, సోమవరపు సత్తయ్య, కాంశెట్టి చంద్రశేఖర్, దాచేపల్లి ప్రకాష్, నాంపల్లి శ్రీనివాస్, తడకమల్ల శ్రీనివాస్, దాచేపల్లి విజయ్‌కుమార్, ఊర కృష్ణమూర్తి, ఉప్పల కృష్ణ, దాచేపల్లి శ్రీనివాస్, నీల రమేష్, సూర్యనారాయణ, రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

బీఈడీ అభ్యర్థుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గణేష్


తలారి గణేష్

రామన్నపేట : బీఈడీ అభ్యర్థుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తలారి గణేష్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

రామన్నపేట : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండంలోని బోగారం గ్రామంలో గురువారం సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ డి.నాగరాజు మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి : ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్‌కుమార్, నరసింహ, పడమటి జగన్ మోహన్ రెడ్డి, మెరుగు మధు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

మోత్కూరు : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా మోత్కూరులోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నా టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులు మానవ హారం నిర్వహించి క్లాత్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కొంపెల్లి సతీష్‌కుమార్, పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రెహమాన్, కోఆర్డినేటర్లు అలీ, తులసి, ప్రిన్సిపాల్ సదానందం పాల్గొన్నారు.

పూల మొక్కలు పంపిణీ


మొక్కలు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

భువనగిరి : వన మహోత్సవంలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో పూల మొక్కలు పంపిణీ చేశారు. ఇళ్లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, డీఈ కొండల్‌రావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఆంథోల్ మైసమ్మ ఆలయ ఈఓ మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరు మల్లారెడ్డి అన్నారు. మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆంథోల్ మైసమ్మ ఆలయ వద్ద వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, గుండ్ల అశోక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తుర్కపల్లి : ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ దేశ్యానాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య , నాయకులు సత్తయ్య, శ్రీనిహస్ రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, ముదుకర్, మహేష్, లక్ష్మి, సతీష్ పాల్గొన్నారు.

తాటి మొద్దే.. విద్యుత్ స్తంభం

గుండాల : విద్యుత్ ప్రమాదాలను అరికట్టాల్సిన విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది ఈ చిత్రం. మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో ననుబాల నర్సయ్య పొలంలో విద్యుత్ స్తంభానికి బదులు తాటి చెట్టు మొద్దును నాటి దానికి ప్లాస్టిక్ పైపును అమర్చి విద్యుత్ తీగలను లాగి వారి నిర్లక్ష్యాన్ని నిరుపించుకున్నారు. తాటి చెట్టు మొదలు పొలంలో ఉండడంతో నీటి తడికి, వర్షాలకు విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయం గుప్పిట్లో గడుపుతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి తాటి చెట్టు మొదలును తొలగించి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


బండకొత్తపల్లిలో తాటి చెట్టు మొద్దుకు లాగిన విద్యుత్ తీగలు

ప్రమాదకరంగా వాటర్‌ట్యాంక్

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద కొన్నేళ్ల క్రితం నిర్మించిన మినీ వాటర్‌ట్యాంక్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ట్యాంకు పునాదులు సైతం పూర్తిగా దెబ్బతిని ఏ క్షణం అయినా కూలిపోయే పరిస్థితి ఉంది. ఈ ట్యాంకు నివాసగృహాల మధ్యలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు జంకుతున్నారు. ట్యాంకును తొలగించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోడం లేదని పలువరు ఆరోపిస్తున్నారు. ఎఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను తొలగించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.


అడ్డగూడూరులో ప్రమాదకరంగా ఉన్న మినీ వాటర్‌ట్యాంక్

యూరియా సరఫరాలో ఇబ్బందులు ఉండొద్దు

భువనగిరి : యూరియా సరఫరాలో ఇబ్బందులు ఉండొద్దని భువనగిరి ఏఓ ప్రసా ద్ అన్నారు. గురువారం మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలోని చందుపట్ల, గౌస్‌నగర్ గ్రామాల్లోని గోదాంలను తనిఖీ చేశారు. యూ రియా నిల్వలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాల మేరకు ఎరువులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల పీఏసీఎస్ బ్యాంకు సీఈఓ నల్లమాస రాములు, సిబ్బంది నవీన్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో గురువారం ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఏఓ శ్రీనివాస్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల బస్తాలకు ఇతర కంపెనీల మందులను లింక్ పెట్టిన, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ ఐబీ విజయ్‌కుమార్, ఏఈఓ శివకుమార్, రైతులు రమేష్, మాధవ రెడ్డి, మల్లేష్, రాజు, నవీన్ పాల్గొన్నారు.


ఆలేరులో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు దత్తప్పగూడెం, పాలడుగు, పాటిమట్ల గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను గురువారం ఎంపీడీఓ బాలాజీ, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో ఏఓలు కీర్తి, సుజాత, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఐబీ ఏఈ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని ఎరువుల దుకాణాలను గురువారం పలువురు అధికారుల బృందం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. స్టాక్ వివరాలను బోర్డుల మీద రాయలన్నారు. ఎరువులకు లింక్ ఉత్పత్తులు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఎంపీడీఓ జలంధర్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లు పరిశీలించారు. అనంతరం మండలంలోని అక్కంపెల్లి, మాందాపురంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.

గుండాల : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో గురువారం ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓలు క్రాంతి, సోమప్ప తదితరులు ఉన్నారు.

న్యాయం ఎక్కడుంటే అక్కడ ఉంటా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: ప్రజలకు అన్యాయం జరగకుండా చూసే జవాబుదారీతనం నాది.. న్యాయం, ధర్మం ఎక్కడ ఉంటే అక్కడే ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సంస్థాన్‌నారాయణపురం మండలంలోని దాకుతండా, రాధానగర్ తండా, పోర్లగడ్డతండాలో ఆయన పర్యటించారు. గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇప్పించే బాధ్యత తనదేనని, అన్ని తండాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కొడుకులకు చిన్నపాటి ప్రభుత్వ కొలువు ఉందని గత సర్కార్ పింఛన్ ఇవ్వలేదని, మీరైనా ఇప్పించాలని పలువురు ఎమ్మెల్యేను వేడుకోగా.. సీఎంతో మాట్లాడి పింఛన్ వచ్చేలా చూస్తానన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మండలానికి ఒక రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివా స్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నర్సింహారావు, ఎస్ఐ జగన్, పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోతు శ్రీను, కరెంటోతు భిక్షపతి, మాజీ జెడ్పీటీసీ భానుమతి, బుజ్జి, నర్సింహ పాల్గొన్నారు.


వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని పెద్దగూడెం, జూలూరు గ్రామాలను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు బిల్లులు రాలేదని కొందరూ లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకరాగా, వెంటనే బ్యాంకర్లతో మాట్లాడి బిల్లుల జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరై ఇప్పటి వరకు నిర్మాణాలు మొదలుపెట్టని వారిని గుర్తించి వారికి వెంటనే నోటీసులు ఇవ్వాలన్నారు. ఇళ్లు కట్టుకోవడానికి ముందుకు రాకపోతే వారి పేర్లను రద్దు చేసి, ఇల్లు కట్టుకునే అర్హులకు మంజూరు చేయాలన్నారు. అనంతరం జూలూరు పశు వైద్యశాలను సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీఓ భాస్కర్, హౌసింగ్ ఏఈ శివాజీ, పంచాయతీ కార్యదర్శులు అరుణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.


పెద్దగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి : డీఎస్పీ

మోత్కూరు : విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసి ఉన్నతస్థాయికి ఎదగాలని సెంట్రల్ క్రైమ్ హైదరాబాద్ డీఎస్పీ చిలుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభా జస్టిస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింహా రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సి.హెచ్.లింగస్వామి, లెక్చరర్లు ఈశ్వరరావు, బి.వెంకటరెడ్డి, పరశురాములు, హరికృష్ణ, సిహెచ్.అంజయ్య, శ్యామ్, సతీష్, నర్సింహా రెడ్డి, మంజుల, లావణ్య పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పడాలి : ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తుర్కపల్లి : ప్రతిఒక్కరూ విద్యాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.గురువారం మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలోని జెడ్పీ హై స్కూల్ ఆవరణలో యడపల్లి రాంరెడ్డి, మన్నే ఫౌండేషన్ చైర్మన్ మహేష్ సొంత నిధులతో నిర్మించిన నూతన డయాస్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం డయాస్ నిర్మించిన దాతలను సన్మానించారు. మాదాపూర్ గ్రామ పరిధిలోని కేవ్లా తండా లో తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటి చైరెపర్సన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, తహసిల్దార్ దేశ్యానాయక్, దనావత్ శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని శ్రీ బోధానంద స్వామి గోసేవాశ్రమంలోని కాలభైరవ శక్తి పీఠం ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీ బోధానంద స్వామి, పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్ గౌడ్, బందారపు బిక్షపతి, యాదగిరిగుట్ట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ హేమేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నేతన్న భరోసాకు 616 దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి : నేతన్న భరోసా పథకానికి పోచంపల్లి నుంచి ఇప్పటి వరకు 616 దరఖాస్తులు వచ్చాయని ప్రత్యేకాధికారిణి, చేనేత, జౌళిశాఖ డీఓ లలిత అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని చేనేత సహకార సంఘంలో నేతన్న భరోసా పథకానికి చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 31 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలో ధన్వంతరి ఆలయంలో ఓజోన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు కాటూరి శ్రీనివా సచార్యులు, మేనేజింగ్ డైరెక్టర్ మధుసూధన్ రెడ్డి, స్థానాచార్యులు, భాస్కరాచార్యులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని రాస్తారోకో



మందోళ్లగూడెం స్టేజీ వద్ద రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చౌటుప్పల్ : చౌటుప్పల్– వలిగొండ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని .. విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని మందోళ్లగూడెం గ్రామ స్టేజీ వద్ద విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో నడిచే బస్సులను రద్దు చేశారన్నారు. గతంలో మందోళ్లగూడెం, సింగరాయ చెర్వు, కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాల మీదుగా వలిగొండకు ఉన్న బస్సు సర్వీస్‌ను రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, ఎస్ఎఫ్ఐ నాయకులు కందటి ఓంసుందర్‌రెడ్డి, ఇట్టబోయిన శివ, కొండే మణికంఠ, బోరెం శ్రీనివాస్‌రెడ్డి, గంగాదేవి శేఖర్,గుత్తా మనోహర్‌రెడ్డి, రాజు,అనిల్‌కుమార్, మణిశంకర్, లింగారెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి

సంస్థాన్ నారాయణపురం: రక్తదానం ప్రాణదానంతో సమానమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో గురువారం మర్రి నర్సిరెడ్డి , సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, బచ్చయ్యల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ – డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. రక్తదానంలో పాల్గొన్న యువకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత నర్సిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు మర్రి మహేందర్ రెడ్డి, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, నాయకులు దొంతగాని పెద్దులు, అయితరాజు గాలయ్య, పిట్ట రాములు, దొంతగాని అమరేందర్, కొత్త శ్రీకాంత్, గాజుల మహేష్ , మల్లేశ్, జోకు మహేష్, నడికుడి నరసింహ,నాగరాజు, శంకరయ్య,ముంత సాయి, వంగూరి సాయి కిరణ్, సాయి కష్ణ, కర్నాటి నరేష్, కిరణ్, శ్రవణ్, ఐతరాజు లింగస్వామి, ముంత శ్రీశైలం, పంకర్ల వికాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం : ఎమ్మెల్సీ


బొమ్మలరామారం : విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న తీన్మార్ మల్లన్న

బొమ్మలరామారం: ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సత్యనారాయణ, బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేటర్ సుదగాని హరిశంకర్ గౌడ్, ఎంఈవో రోజారాణి, నాయకులు పక్కీరు రాజేందర్ రెడ్డి, తిరుమణి నాగరాజు గౌడ్, శ్రీహరి, ఉపాధ్యాయ బృందం వరలక్ష్మీ, నిర్మల జ్యోతి, గిరిధర్ రెడ్డి, క్రిష్ణమూర్తి, జూపల్లి బాలకృష్ణ పలు వురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మోటకొండూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఆయన వెంట బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సుదగాని హరిశంకర్ గౌడ్, డీఈఓ సత్యనారాయణ, ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, గాజుల రమేష్‌గౌడ్, ప్రధానోపాధ్యయులు మోర బాలగంగాధర్‌రెడ్డి, చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, నాతి మల్లేష్‌గౌడ్, ఆర్ఐ ఆసీఫ్, ఎస్ఐ నాగుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర


మాట్లాడుతున్న వెంకట్

బీబీనగర్: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ని అఖిల భారత వ్యవకసాయ సంఘం ఆల్ ఇండియ ప్రధాన కార్యదర్శి వెంకట్ అన్నారు. బీబీనగర్‌లో గురువారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, ప్రదాన కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు ప్రసాద్, పద్మ, అయిలయ్య, నర్సింహ్మ, యాదగిరి, బాల్‌రాజు, చంద్రారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు

భువనగిరి : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడులకను గురువారం భువనగిరి పట్టణంలో పార్టీ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైకుంఠద్వారం వద్ద బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఆలేరు నుంచి యాదగిరిగుట్ట ఆలయానికి పాదయాత్రగా వచ్చిన యువకులకు స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, శ్రీనివాస్‌గౌడ్, గడ్డమీది రవీందర్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, పల్లెపాటి బాలయ్య, ముక్కెర్ల సతీష్ పాల్గొన్నారు.


భువనగిరి : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


యాదగిరిగుట్ట : కేక్ కట్ చేస్తున్న మహేందర్ రెడ్డి

గిరిజన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక తీజ్ పండుగ


బొమ్మలరామారం : రామస్వామి తండాలో తీజ్ వేడుకలో పాల్గొని నృత్యాలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


తుర్కపల్లి : తీజ్ వేడుకలో పాల్గొన్న గొంగిడి మహేందర్ రెడ్డి

బొమ్మలరామారం : గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని రామస్వామి తండాలో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకలో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం గిరిజనులతో కలసి మొలకల బుట్టలతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పలువురు తండా వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల పరిధిలోని కేవ్లా తండా, పొట్టిమర్రి తండాలో గురువారం తీజ్ వేడుకలు నిర్వహించారు. వేడుకలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి హహేందర్ రెడ్డి, నాయకులు హ రినాయక్, రాజనర్సింహ, శ్రీనిహస్ రెడ్డి,రాజేష్ నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి

మోత్కూరు : కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలిలని బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు పోచం సోమ య్య, సయ్యద్, ఏనుగు జితేందర్‌రెడ్డి, వేముల దశరథ, బాల నర్సయ్య, గుంటి సతీష్, బండ నరసింహ, కడమంచి సైదులు పాల్గొన్నారు.

యాదినేని చెరువు పరిశీలన

భువనగిరి : పట్టణంలోని ముగ్దంపల్లి రోడ్డులో గల యాదినేని చెరువును గురువారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, సీపీఎం నాయకులు వల్ల దాస్ అంజయ్య, దండుగిరి, కూర రాములు, మద్ది గణేష్ మద్ది నరసింహ, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహాసభలను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం): వలిగొండ మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న సీపీఐ మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహా సభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, బత్తిని నరేష్; ఎండి నయీం, నాయకులు సుల్తాన్ పురుషోత్తం, జల్ది రాములు, జక్క దయాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సయ్య, రాజమణి పాల్గొన్నారు.

నియోజకవర్గ సాధనకు కృషిచేయాలి

రామన్నపేట : రామన్నపేట నియోజకవర్గ సాధనకు కృషిచేయాలని నియోజకవర్గ సాధన కమిటీ గౌరవాధ్యక్షుడు రెబ్బాస్ రాములు, అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి లింగయ్య, బండ మధుకర్‌రెడ్డి కోరారు. గురువారం నియోజకవర్గ సాధనకమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని దుకాణదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రమేష్, వరికల్ గోపాల్, పరిటాల రవి, జెట్టి శివప్రసాద్, బందెల అశోక్, ఎండీ ఫజల్‌బేగ్, గంగాపురం యాదయ్య, యాదగిరి పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ఆలేరురూరల్ : ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన శ్రీపతి హరికృష్ణ ఇటీవల మృతి చెందాడు. గ్రామీణ బ్యాంక్ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ. 20 లక్షల చెక్కును గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఆశలత, బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా జంపాల సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ప్రధాన జీవన్‌జ్యోతి పథకం కింద మంజూరైన రూ. 2లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి విష్ణు, లీడ్ బ్యాంక్ ఆఫీసర్ వంశి, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, బ్యాంకు మిత్ర స్వర్ణలత పాల్గొన్నారు.